# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 1వ తరగతి - తెలుగు

**విద్యార్థి పేరు : ...................... .............** **సమయం : $2\frac{1}{2}$ గం॥**

**రోల్ నెంబర్ : ...................... .............**

| విద్యాప్రమాణం | 1 | 2 | 3 | 4 | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | |

---

### I. 'దండ' గేయాన్ని విని, క్రింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

సీతమ్మ వాకిట సిరిమల్లె చెట్టు......................

...................................................................

..................... సీతమ్మ ముచ్చటగ జడనిండ.

### ప్రశ్నలు

1. సిరిమల్లె చెట్టు ఎవరి వాకిట ఉంది?
2. కొమ్మను ఎలా వంచాలి?
3. పూలను ఎలా కోయాలి?
4. కోసిన పూలను ఏం చేస్తారు?

### II. (అ) ఈ కింది పదాలను చదవండి.

1. సరదా  2. కాగడా  3. టపాకాయ  4. సహాయం

### (ఆ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదవండి.

1. బిర______బీర
2. విడి______వీడి
3. చిర______చీర
4. దినం______దీనం

(ఇ)కింది పదాలు చదవండి ( ు ) (కొమ్ము) ( ూ ) కొమ్ముదీర్ఘం ఉన్న అక్షరాలకు

"O" చుట్టండి.

1. రూపాయి 2. మశూచి 3. గూడు 4. బూరెలు

III (అ) ఏవైనా నాలుగు పదాలు ఉక్తలేఖనంగా రాయండి.

1)______________ 2) ______________ 3)_______________ 4)____________

(ఆ) కింది బొమ్మల పేర్లు రాయండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| | | | |

(ఇ) గళ్ళలోని అక్షరాలతో (4) పదాలు రాయండి.

| | |
|---|---|
| ఈ | త |
| ల | గ |

1. ---------------
2. ---------------
3. ----------------
4. ----------------

IV. బొమ్మ చూడండి. మీరు గీయండి పేరు రాయండి. రంగులు వేయండి.

| | |
|---|---|
|  |  |
| | |

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 2వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ........................................ సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ....................... ..................

| విద్యాప్రమాణం | I | II | III | IV | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | |

---

**I. 'దీపావళి' గేయాన్ని విని, క్రింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.**

దీపావళి వచ్చెరా.............................

.......................................................

.......................................................

.................. లడ్డు మిఠాయి పంచెరా.

**ప్రశ్నలు**

1. ప్రమిదను తెచ్చింది ఎవరు?
2. చిచ్చుబుడ్డిని కాల్చింది ఎవరు?
3. టపాకాయ ఎలా పేలింది?
4. మీకు తెలిసిన మిఠాయిల పేర్లు చెప్పండి?

**II. (అ) కింది పదాలలో తేడాను గుర్తిస్తూ చదవండి.**

1. ఒడాణం - ఒడ్డాణం
2. వితనం - విత్తనం
3. గగోలు - గగ్గోలు
4. కబడీ - కబడ్డీ

**(ఆ) కింది పదాలను తప్పులు లేకుండా ధారాళంగా చదవండి.**

1. బచ్చలికూర
2. విస్సన్న
3. కజ్జికాయ
4. పచ్చిక

**(ఇ) కింది మహాప్రాణ పదాలను తప్పులు లేకుండా చదవండి.**

1. భోజనం
2. ఖాజావలి
3. ఘోరము
4. ధీమంతుడు

**III (అ) (ౖ, ా, ి , ీ) గుణింతాలతో ఏర్పడే ఏవైనా నాలుగు పేర్లు / పదాలు రాయండి.**

1.________ 2) _______ 3) _______ 4) _______

**(ఆ)** కింది పక్షుల బొమ్మలు చూడండి. పేర్లు రాయండి.

| | | | |
|---|---|---|---|
|  |  |  |  |
| | | | |

**(ఇ) ఏవేని నాలుగు పదాలను ఉక్తలేఖనంగా రాయండి.**

1) ___________ 2) __________ 3) _____________4) ___________

IV. చుక్కలు కలుపుతూ ఏనుగు బొమ్మ గీయండి. మూడు వాక్యాలు రాయండి.



1) ..........................................................................................

2) ..........................................................................................

3) ..........................................................................................

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 3వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ........................................ సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ...................... .................

| విద్యాప్రమాణం | I | II | III | IV | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | |

---

**I. "ఏ మవుతుందో" అనే గేయాన్ని విని, క్రింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.**

బాలల్లారా వినరండి......................

......................................................

......................................................

.............. ఏ మవుతుందో చెప్పండి.

**ప్రశ్నలు**

1. వానలు కురవకపోతే ఏమవుతుంది?
2. సూర్యుడు ఉదయించకపోతే ఏమవుతుందో ఊహించి చెప్పండి?
3. నీరు దొరకకపోతే ఏమవుతుంది?
4. ఆగకుండా వర్షాలు పడితే ఏమవుతుంది?

**II. (అ) ఈ క్రింది పేరాను చదవండి సంయుక్త పదాల కింద గీత గీయండి.**

ఆ రోజు నుండి ప్రతి రాత్రీ రామయ్య మాటువేసి కాపలా కాశాడు. పున్నమి రాత్రి వచ్చింది. వెన్నెల పిండి ఆరబోసినట్లు ఉంది. రామయ్య జాగ్రత్తగా చూస్తున్నాడు. ఇంతలో ఒక ఆద్భుతం జరిగింది. ఆకాశం నుంచి ఒక కాంతి నెమ్మదిగా తోటలోకి దిగింది. అది ఒక అందమైన రెక్కల ఏనుగు! మిలమిలా మెరుస్తున్నది. రామయ్య ఆశ్చర్యానికి అంతులేదు.

**(ఆ) మహాత్మగాంధీ పాఠం ఆధారంగా కింది వాక్యాలు ఒప్పో (✓) తప్పో (×) గుర్తించండి.**

1. గాంధీగారి తల్లి పుత్లీబాయి ( )
2. గాంధీ గారు బందరులో పుట్టారు ( )
3. గాంధీ గారు తమ పనులు తామే చేసుకునేవారు ( )
4. గాంధీ గారికి "చాచా" అనే బిరుదు గలదు ( )

**(ఇ) కింది గేయ పంక్తులను సరిచేసి రాయండి.**

1. కత్తి పడవలు విహరిస్తాం ..................................
2. వాగులు వంకలు చేసేస్తాం ..................................
3. వేలిముద్రలతో చేసేస్తాం. ..................................
4. విత్తనాలను నడిపేస్తాం. .................................

III **(అ) కింది లఘు ప్రశ్నలకు మూడింటికి సమాధానాలు రాయండి.**

1. బాలు అంటే ఏ జంతువు? అది ఎక్కడి నుండి ఎక్కడికి వచ్చింది?
2. నిజంగా గిన్నెలు పారిపోయాయా? అవి అసలు ఎక్కడ ఉన్నాయి?
3. మీ ఇంటిని ఏ ఏ వస్తువులతో శుభ్రపరుస్తారో రాయండి?

**(ఆ) కింది వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. బతుకమ్మ పండుగను గురించి చదివారు కదా ! మీరు ఏయే పండుగలు ఎలా జరుపుకుంటారో రాయండి?
2. మీకు ఆటలంటే ఇష్టం కదా! మీకు ఇష్టమైన ఒక ఆటను ఎలా ఆడతారో రాయండి?

IV. **(అ) కింది వాక్యాలలో గీత గీసిన పదం యొక్క వచనం మార్చి వాక్యాలను మరలా రాయండి.**

1. గాలిలో <u>**పక్షులు**</u> ఎగురుతున్నాయి

..............................................................

2. గంప కింద <u>**కోడి**</u> ఉంది

..............................................................

3. చెట్టు పైన <u>**కాకి**</u> ఉంది

..............................................................

4. బెల్లం పై <u>**ఈగలు**</u> వాలాయి.

..........................................................

**(ఆ) కింది పదాలు ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1. రాజు - ఉంగరం ......................................
2. మొక్క - పువ్వు ......................................
3. బడి - గంట ......................................
4. బస్సు - టిక్కెట్టు ......................................

**(ఇ) కింది పదాలను వాటి అర్థాలతో జతపరచండి.**

1. నేస్తాలు - ప్రేమ
2. సహకారం - పలకరించడం
3. మమకారం - చుట్టాలు
4. బంధువులు - స్నేహితులు

సహాయం

V. ఇల్లు - ఇంటి చుట్టూ పూల మొక్కలు, కొబ్బరి చెట్టు ఉన్నట్లు బొమ్మగీయండి. రంగుల వేయండి. దాన్ని గురించి రాయండి.

VI. మీ స్నేహితులు ఆటల పోటీలో గెలిస్తే వాళ్ళను ఎలా అభినందిస్తారు? ఓడిపోతే ఏం చెబుతారు?

VII. కింది వాక్యాలలో విరామ చిహ్నాలను (. ,) సరైన చోట ఉంచండి.

అ) మా ఊరి పేరు రామాపురం మా ఊరిలో శివాలయం చర్చి చెరువు పోస్టాఫీసు ఉన్నాయి

ఆ) ఈ క్రింది పదాలలో నామవాచక పదాలను సున్నాచుట్టండి.

రాజు తెల్లారింది అద్భుతమైన, ఏనుగు, నల్లని, హైదరాబాద్, ఆహా!, చిలుక, గబగబా, లడ్డు.

ఇ) మీకు తెలిసిన ఐదు సర్వనామాలు రాయండి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 4వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ...................... ................  సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ...................... ................

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

**I. 'తోడేలు గర్వం' గేయాన్ని విని, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.**

సాయంత్రపు ఈ రెండల..............

......................................................

......................................................

.............. ఫలహారము మొదట పెట్టె.

**ప్రశ్నలు**

1. తోడేలు నీడ దానికంటే పొడువుగా ఎందుకు కనిపించింది?
2. తోడేలు ఆ రోజు నుండి తానే అడవికి రాజని ఎందుకు అనుకుంది?
3. తోడేలు రాజు అవగానే ఏమేమి చేస్తానని అనుకున్నది?
4. సింహానికి తోడేలు మీద ఎందుకు కోపం వచ్చింది?

**II. (అ) కింద ఇచ్చిన పదాల ఆధారంగా ఖాళీలు పూరించండి. (భుజాన, జింక, వేటగాడి, ఎలుక, భైరవుడు)**

1. .......................................... వలను కొరికింది.
2. జింక ..................................వలలో చిక్కింది
3. తాబేలును వేటగాడు ..................................వేసుకున్నాడు.
4. ........................వేటకు బయలుదేరెను.

**(ఆ) కింది వాక్యాలలోని పదాలు తారుమారు అయ్యాయి. వాటిని సరిచేసి అర్థవంతమైన వాక్యాలు రాయండి.**

1. బట్టలు నేసే 'చేనేత పరిశ్రమ' చేతితో పరిశ్రమనే అని అంటారు
2. రంగులు వేయటాన్ని కుంచెలతో, కలాలతో అని అంటారు 'కలంకారీ'
3. తల దువ్వుకోవడానికి మనం తయారు చేయడం వాడే దువ్వెనలను కూడా కుటీర పరిశ్రమే.
4. మరో పేరు కుటీరపరిశ్రమలకే లఘుపరిశ్రమలు.

**(ఇ) కింది పట్టికలోని పదాలతో నాలుగు వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| చెట్లు | ప్రాణవాయువును<br>మేఘాలను వర్షం పడేటట్లు<br>వరదలు రాకుండా<br>చల్లదనాన్ని, నీడను | చల్లబరుస్తాయి / చేస్తాయి<br>కాపాడుతాయి /<br>అందిస్తాయి. |

1. ...........................................................................................
2. ...........................................................................................
3. ...........................................................................................
4. ...........................................................................................

**III (అ) కింది లఘు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. జింక, కుందేలు ఏమని సందేహించాయి?
2. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల మనకు సమాచారం ఎలా చేరుతోంది?
3. మీ గ్రామం / ప్రాంతంలో ఏ యే చేతి వృత్తుల వారు ఉన్నారో తెలుపండి.

**(ఆ) కింది వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. మిత్రలాభం చిత్రకథను సొంత మాటలలో రాయండి.
2. మీకు అనారోగ్యము కలిగినప్పుడు సెలవు కోరుతూ ప్రధానోపాధ్యాయుడికి ఎలా సెలవు దరఖాస్తు రాస్తారో రాయండి.

IV. (అ) కింది గీత గీసిన పదాలకు ఏక వచన రూపాలు రాయండి.

1. **ఎలుకలు** కలుగులో నివసిస్తాయి...................................
2. చెరువు గట్టు మీద **కాకులు** వాలాయి...........................
3. పూర్వం వేరే ఊరికి వెళ్ళాలంటే **బండ్లు** కట్టుకొని వెళ్ళేవారు..........................
4. **విద్యార్థులు** పాఠశాలకు బయలుదేరారు.

(ఆ) కింది పదాల ఆధారంగా సొంత వాక్యాలు రాయండి.

1. ప్రోత్సాహం =
2. ప్రముఖస్థానం =
3. ఉత్పత్తి =
4. కుటీరం =

(ఇ) కింది గళ్ళలోని అక్షరాలలో నదుల పేర్లు దాగి ఉన్నాయి. వాటిని రాయండి.

| | | | |
|---|---|---|---|
| స | ర | యూ | గో |
| శి | కా | డ | దా |
| గం | గ | వే | వ |
| య | ము | న | రి |

1................................................
2................................................
3................................................
4...............................................

V. సింహం చేతిలో తోడేలు చనిపోకపోతే ఏమై ఉండేదో రాయండి?

VI. చేతిపనితో అద్భుతమైన కళాఖండాలు సృష్టించే కుటీర పరిశ్రమలలో పనిచేసే కళాకారులను మీరు ఎలా అభినందిస్తారో తెలుపండి?

VII. (అ)కింది వాక్యాలలో విరామ చిహ్నాలను (. , !) సరైన చోట ఉంచండి.

మీకు బడికి వేళ అవుతోంది ఇక వెళ్ళిరండి జాగ్రత్త సుమా రోడ్డు దాటేటప్పుడు బస్సులు లారీలు కార్లు వంటి వాహనాలు వస్తుంటాయి చూసి నడవండి

(ఆ) కింది వాక్యాలు చదవండి. క్రియా పదాలు కింద గీత గీయండి.

1. ఆంధ్రప్రదేశ్‌లో పోచంపాడు వద్ద శ్రీరాంసాగర్ అనకట్టను నిర్మించారు
2. నా నుండి ప్రయోజనాలను పొందుతున్నారు.
3. రైతులు పంట పొలాన్ని సస్యశ్యామలం చేస్తున్నారు,
4. విద్యార్థులు తమ తరగతి గదులను అందంగా అలకరించారు.

(ఇ) కింది వాక్యాలలో విశేషణాలను గుర్తించండి.

1. సుభాష్ మంచి బాలుడు
2. ద్రాక్ష పుల్లగా ఉంటుంది
3. మాధవి తెలివైన బాలిక
4. ఆకాశంలో నల్లని మేఘాలు కమ్ముకున్నాయి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 5వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ......................................... సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ......................................

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

**I. 'దురాశ' కథ విని, ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.**

**ప్రశ్నలు**

1. భైరవుడు "లేచిన వేళా విశేషము ఇదేనేమో" అని ఎందుకు సంతోషించాడు?
2. నక్క స్వభావం ఎలాంటిది? దానికి ఎందుకు పేరాశ కలిగింది?
3. నక్క తను చూసిన కళేబరాలను ఏవిధంగా తినాలనుకుంది?
4. నక్క ఏ విధంగా మరణించింది?

**II. (అ) కింది పేరా చదవండి. 4 ప్రశ్నలు తయారు చేయండి.**

హైదరాబాద్‌లో రామస్వామి అనే కార్మికుడు ఉన్నాడు. అతనికి పదవ తరగతి చదివే అబ్బాయి ఉన్నాడు. వారి కుటుంబం ఓ పారిశ్రామిక వాడలో నివసిస్తోంది. రామస్వామి తనకు వచ్చే కొద్దిపాటి జీతంతో సంసారాన్ని గడుపుతున్నాడు.

1. ..........................................................................................................
2. ..........................................................................................................
3. ..........................................................................................................
4. ..........................................................................................................

**(ఆ) కింది గేయ భాగం చదవండి. ఇవ్వబడిన పదాలకు అదే అర్థము వచ్చే పదాలను గుర్తించి రాయండి.**

ఏ పూర్వపుణ్యమో ఏ యోగబలమో
జనియించి నాడవీ స్వర్గఖండమున
ఏ మంచి పూవులన్ పూజించినావో
నిను మోసె ఈ తల్లి కనక గర్భమున

1. మాతృమూర్తి =..........................................
2. పుష్పాలు =..........................................
3. పుట్టుట =..........................................
4. శక్తి =..........................................

**(ఇ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలు తారుమారయినాయి. వాటిని సరైన స్థానంలో ఉంచి పేరాను మరలా రాయండి.**

సంక్రాంతి పంటల **సన్నాహాలు** రైతులు పండించిన **ధనుర్మాసం** ఇంటికి చేరి ప్రతి ఇల్లు ధన్యలక్ష్మితో కళకళలాడుతుంటుంది. **పండుగ** మొదలైనప్పటి నుండి **పంటలు** మొదలవుతాయి.

III **(అ) కింది లఘు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. మనం మన జాతి గౌరవాన్ని ఎలా నిలుపవచ్చు?
2. పాము వలన చీమలకు ఎలాంటి నష్టం కల్గింది?
3. ప్రకాశం తల్లి ఆయనను చదివించడానికి ఏ విధంగా కష్టపడింది?

**(ఆ) కింది వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. బమ్మెర పోతన గొప్పతనాన్ని గూర్చి జంధ్యాల పాపయ్య శాస్త్రి ఎలా వర్ణించాడు?
2. మీ తల్లిదండ్రుల నీవు ఎలా ఉంటే ఇష్టపడతారో సొంతమాటల్లో రాయుము.

IV. **(అ) కింది పదాలను ఒకే వాక్యంలో ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1. ఆహారం, ఆరోగ్యం
2. కాలుష్యం, వ్యాధులు
3. చెట్లు, పర్యావరణం
4. మేఘం, వర్షం

(ఆ) ఈ కింది వాక్యాలు చదవండి. గీత గీసిన పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

1. పగటి పూట **వెలుతురు** గా ఉంటుంది./ రాత్రి పూట.................................
2. రాముడు **మంచి** బాలుడు. / అల్లరి పనులు చేసే రవి...............................
3. మంచిపనులు చేసే వారికి **గౌరవం** ఉంటుంది. / చెడు పనులు చేసే వారికి......................
4. మంచి అలవాట్లు గలవారు **ఆరోగ్యంగా** ఉంటారు. / మంచి అలవాట్లు లేనివారు............

**(ఇ) కింది గళ్ళలో దాగి ఉన్న పండుగల పేర్లు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| సం | ద | ప | ల | ఈ |
| క్రాం | క | స | హ | క్రి |
| తి | చ | మొ | రా | స్ |
| దీ | పా | వ | ళి | మ |
| డ | ము | ద | హ | స్ |

1.................................................

2.................................................

3.................................................

4.................................................

**V. 'కాకి-నక్క' గేయ కథను సంభాషణ రూపంలో రాయండి.**

**VI. రాజాశ్రయానికి ఆశపడకుండా వ్యవసాయం చేసుకుంటూ కావ్యాలు రచించిన పోతనను నీవు ఎలా అభినందిస్తావు?**

**VII. (అ) కింది వాక్యాలలో విరామ చిహ్నాలు (. , ! ? " ) లోపించాయి. వాటిని సరైన చోట ఉంచండి.**

రాముా ఈ రోజు నువ్వు బడికి వెళ్ళ లేదా అని అడిగాడు తాతయ్య లేదు తాతయ్యా నేను రవి రాజు పాఠశాలలో నాటడానికి కావలసిన మొక్కలు సేకరిస్తున్నాము. ఈ రోజు.

(ఆ) **కింది వాక్యాలు చదవండి. కింది పట్టికను నింపండి.**

1. రవి బడికి వచ్చాడు.
2. ఆమె పాడుతోంది.
3. అతను అన్నం తిన్నాడు.
4. అనిల్ హైద్రాబాద్‌కు వెళ్తాడు.
5. పావని పుస్తకం చదువుతున్నది.

6. మా మామయ్య ఊరి నుండి వస్తాడు.

| జరిగిన పని | జరుగుచున్న పని | జరగాల్సిన పని |
| --- | --- | --- |
| 1. | 1. | 1. |
| 2. | 2. | 2. |

**(ఇ) కింది పట్టికలోని అక్షరాలతో నామవాచకాలను రాయండి.**

| | | | | | |
| --- | --- | --- | --- | --- | --- |
| | ద్దం | కి | కృ | సు | మ్మ |
| అ | కా | య్య | ష్ణ | బ్బ | నా |
| | యి | డు | పే | ట | |

1.................................................

2.................................................

3.................................................

4...............................................

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు - II

## 6వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ..........................................  సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ...................... ...................

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

**I. ఓ కూనలమ్మ! గేయాన్ని వినిపించి, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి.**

1. ఓ కూనలమ్మ! గేయం ద్వారా ఆరుద్రగారు ఏమి కోరుకుంటున్నారు?
2. వ్యక్తికి మంచి పేరు రావాలంటే ఏం చేయాలి?
3. భాగవతాన్ని ఎవరు రాశారు? అది ఏం తెలియజేస్తుంది?
4. ఈ గేయంలో నీకు నచ్చిన అంశం ఏది? అది ఎందుకు నచ్చింది?

**II. ఈ కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**(అ). కింది పద్యాన్ని చదివి, భావాన్ని సొంత మాటల్లో రాయండి.**

పరహితము లేని సంపద
ధరనెవ్వడు గూర్చెనేని దక్కకపోవున్
మురిపెంబున జుంటీగలు
మరి కుడువక గూర్చు తేనె మార్గము సుమతీ!

**(ఆ) కింది పేరా చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ఒకరోజు అంతర్జాతీయ స్థాయి ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్ (వన్ డే) 2011ను అంతర్జాతీయ క్రికెట్ సమాఖ్య (ఐ.సి.సి) నిర్వహించింది. ఇది ఫిబ్రవరి 18వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగింది. ఈ టోర్నమెంట్‌ను. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లు సంయుక్తంగా నిర్వహించాయి. దీనిలో 14 దేశాలు పాల్గొన్నాయి. ముంభాయిలోని వాంఖేడే స్టేడియంలో భారత్, శ్రీలంకల మధ్య జరిగిన ఫైనల్

మ్యాచ్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది సిరిస్‌గా ఎంపికయ్యాడు.

**ప్రశ్నలు:**

1. 2011 ప్రపంచకప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏయే దేశాలు నిర్వహించాయి?
2. నీకు నచ్చిన క్రికెట్ క్రీడాకారుడెవరు? ఎందుకు?
3. ఫైనల్ మ్యాచ్ ఎక్కడ జరిగింది? అందులో విజేత ఎవరు?
4. మీకు తెలిసిన ఆటల పేర్లు రాయండి. అందులో మీ కిష్టమైన ఆట ఏది?

**(ఇ)క్రింది పేరాను చదివి తప్పులను గుర్తించండి. వాటిని సరిచేసి, పేరాను తిరిగి రాయండి.**

మన సాతంత్రానికి గుర్తు అయిన జెండాను ఎగరేయాలి. ఇది ఎందరో వీరుల పాణలను లెక్క చేయకుండా పొరడి సాధించినది. దీన్ని చూసినప్పుడు మన దేశీయులకు కొత్త ఉతాహం పుడుతుంది. ఇది బారత దెశమంతటా కనిపించాలి.

## III. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**(అ) కింది లఘు ప్రశ్నలలో ఏవైన మూడింటికి సమాధానాలు రాయండి.**

1. ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల మనకు కలిగే లాభం ఏమిటి?
2. కీర్తిని గడించాలంటే ఏం చేయాలి? చరిత్రలో కీర్తిని గడించిన వ్యక్తుల పేర్లు రాయండి?
3. గుడిగంటలు నిరంతరం మోగాలంటే ప్రజలు ఎలా మారాలి?
4. జారిన గుండె కథలో ముసలి తండ్రి తన కొడుకులు, కూతురి ని గురించి ఏం చెప్పాడు?
5. ఏ పనిలోనైనా విజయం సాధించాలంటే ఏం చేయాలి?

**(ఆ) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏవైన రెండింటికి సమాధానాలు రాయండి.**

6. మీ గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను గురించి గ్రామ సర్పంచ్ / సంబంధిత అధికారికి లేఖ రాయండి.
7. స్నేహబంధం కథను మీ సొంత మాటల్లో రాయండి.
8. హెలెన్ వ్యక్తిత్వాన్ని గురించి పది వాక్యాలు రాయండి.

## IV. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

### (అ) కింది పదాలకు అర్థాలు రాసి వాటితో సొంత వాక్యాలు రాయండి.

1. పతాకం : ..........................
2. జగడం : ..........................
3. యుక్తి : ..........................
4. వసుధ : ..........................

### (ఆ) కింది ప్రకృతి పదాలను వికృతి పదాలతో జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. కీర్తి | ( ) | అ. బాస |
| 2. స్నేహం | ( ) | ఆ. సత్తి |
| 3. భాష | ( ) | ఇ. నెయ్యం |
| 4. శక్తి | ( ) | ఈ. కీరితి |

### (ఇ) కింది వాక్యాలను వ్యతిరేక వాక్యాలుగా మార్చి రాయండి.

1. తన కోపమే తనకు శత్రువు.
2. వర్షాలు పడినందుకు రైతులు సంతోషించారు.
3. కష్టపడితే దేనినైనా సాధించవచ్చు.
4. బాగా చదవకపోతే మార్కులు రావు.

## V. కింది ప్రశ్నలలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

1. ప్రకృతి అంటే చెట్లు, పక్షులు, కొండలు, చెరువులు మొదలగునవి కదా! ఈ చిత్రాన్ని గీచి దానిని వర్ణిస్తూ పది వాక్యాలు రాయండి.
2. మణిపూసలు పాఠంలోని పద్యాల ఆధారంగా 5 నీతి వాక్యాలు రాయండి.
3. "మేముసైతం" పాఠంలో లింగమ్మ, తాతయ్యకు రాసిన ఉత్తరం ఆధారంగా సంభాషణ రాయండి.

## VI. కింది ప్రశ్నల్లో ఒకదానికి సమాధానం తెలపండి.

1. "ఆకాశం నిండా స్వాతంత్ర్యపు జెండా" పాఠంలో మీకు నచ్చిన పదాలు / వాక్యాలు ఏవి? ఎందుకు నచ్చాయో తెలపండి?
2. మీరు చదివిన మంచి గేయం / పద్యం / కథను గురించి చెప్పండి?
3. మీ తరగతి / పాఠశాలలో బాగా పాటలు పాడే వారిని గూర్చి ప్రశంసిస్తూ చెప్పండి?

## VII. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. **సోమనాద్రి** అడవికి వెళ్ళాడు. (గీత గీచిన పదం ఏ భాషభాగం)
2. హిమాలయ పర్వతాలు **అందంగా** ఉన్నాయి. (గీత గీచిన పదం ఏ భాషభాగం)
3. 'ఒకప్పుడు'. (ఈ పదాన్ని విడదీసి సంధి పేరు రాయండి)
4. విక్రమార్కుడు నదికి వెళ్ళాడు.
   విక్రమార్కుడు స్నానం చేశాడు. (ఈ వాక్యాలను కలిపి ఒకే వాక్యంగా రాయండి)

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 7వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : .......................................... సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ...................... ..................

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

**I. 'పిల్లలకో ఉత్తరం' పాఠంలోని మొదటి 3 పేరాలు వినిపించి, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి.**

1. ఈ ఉత్తరం ఎవరు ? ఎప్పుడు ? ఎవరికి రాశారు ?
2. నెహ్రూ తనకు ఏవంటే ఇష్టమని చెప్పాడు ?
3. పిల్లల పట్ల పెద్దలకు, ఎలాంటి అలవాటు ఉంటుందని నెహ్రూ చెప్పారు?
4. లేఖలను ఏ యే సందర్భాలలో రాస్తారో చెప్పండి?

**II. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**అ. కింది పద్యాన్ని చదివి, భావాన్ని రాయండి.**

మొదలఁ జూచినఁగడు గొప్ప పిదపఁగుఱుచ
యాది గొంచెము తర్వాత నధికమగుచుఁ
దనరు, దిన పూర్వ, పర భాగ జనిత మైన
ఛాయ పోలికఁ గుజన సజ్జనుల మైత్రి

**ఆ. కింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

కవి సింహా, అభ్యుదయ కవితా చక్రవర్తిగా బిరుదులు పొందిన దాశరథి కృషమాచార్యులు గారు 1925 సంవత్సరంలో వరంగల్ జిల్లాలోని చిన్న గూడూరు గ్రామంలో జన్మించారు. వీరు దాశరథి అనే కలంపేరుతో అగ్నిధార, పునర్నవం, రుద్రవీణ, అమృతాభిషేకం, మహాంధ్రోదయం, ఆలోచనాలోచనాలు, గాలీబ్ గీతాలు

మొదలైన రచనలెన్నో చేశారు. 1967 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, 1974 కేంద్ర సాహిత్య అకాడమి అవార్డులు పొందారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా పని చేశారు. 1987 సంవత్సరంలో మరణించారు.

**ప్రశ్నలు:**

1. కృష్ణమాచార్యులు గారు ఎప్పుడు ? ఎక్కడ జన్మించారు?
2. కృష్ణమాచార్యులు గారి రచనలు ఏవి?
3. మీకు తెలిసిన కవుల పేర్లు రాయండి?
4. మీకు తెలిసిన ఏవైనా మూడు గ్రంథాల పేర్లు రాయండి?

**(ఇ) కింది పేరాను చదివి, 4 ప్రశ్నలు తయారు చేయండి.**

చిత్రలేఖనం, సంగీతం, శిల్పం, నృత్యం, కవిత్వం వంటివి లలితకళలు. భావం మనస్సుకు హత్తుకునే రకంగా బొమ్మను గీయడం చిత్రలేఖనం. వీనుల విందుగా ఉండే గానకళ సంగీతం. మనలను కదలకుండా అనేక భావాలను మనసుకు అందించే కళ శిల్పకళ. రాగ, తాళ, లయలకు తగిన విధంగా అభినయం చేయడం నృత్యకళ. ఒక భావాన్ని సూటిగా చెప్పకుండా మాటల వెనుక మరుగ పరచి మనుసుకు ఉల్లాసం కలిగించే విధంగా పదాలను కూర్చి చెప్పేది కవిత్వం.

## III. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**(అ) కింది లఘు ప్రశ్నలలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి.**

1. మహాత్ములకు సహజ గుణాలు ఏవి?
2. సముద్రం, ఆకాశం గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి?
3. యుద్ధాలు ఎందుకు చేస్తారు? వాటి వల్ల లాభమా? నష్టమా? ఎందువల్ల?
4. కవికి, చిత్రకారుడికి ఉండే పోలికలు, బేధాలు ఏమిటి?
5. మీకు తెలిసిన మూడు సామెతలు రాసి వాటి అర్థాలు తెలపండి.?

**(ఆ) కింది వ్యాస రూప ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి.**

6. తెలుగు భాష గొప్పతనాన్ని గురించి రాయండి?
7. అతిథి మర్యాద కథను మీ సొంతమాటల్లో రాయండి?
8. ఆచార్య వినోబా బావే గురించి పది వాక్యాలు రాయండి?

## IV. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

### (అ) కింది పదాలకు అర్థాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.

1. అంభోధి : .........................
2. కలిమి : .........................
3. మార్గం : .........................
4. సంగతి : .........................

### (ఆ) కింది వాక్యాలలో గీత గీచిన పదాలకు అదే అర్థం వచ్చే రెండు పదాలను రాయండి.

1. **దేవాలయంలో** దేవుడి విగ్రహాలు ఉంటాయి.
2. సర్వేంద్రియాణాం **నయనం** ప్రధానం
3. **చెట్లు** వల్ల వర్షాలు కురుస్తాయి
4. **ధరణిలో** రక రకాల ఖనిజాలు ఉంటాయి.

### (ఇ) కింది వాక్యాలలో గీత గీచిన పదాలకు వికృతి / ప్రకృతులు రాయండి.

1. కవితలు వింటే **హృదయం** ఉప్పొంగుతుంది
2. చదువు కోవడం వల్ల సమాజంలో **గౌరవం** లభిస్తుంది.
3. **పుస్తకం** మంచి మిత్రుని వంటిది
4. పేదాలకు సహాయం చేయడం **పున్నెం**

## V. కింది వాటిలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి.

1. జవహర్ లాల్ నెహ్రూ పిల్లలకు ఉత్తరం రాశారు కదా ! మీ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వర్ణిస్తూ మిత్రునికి లేఖ రాయండి.
2. మన మాతృభాష కన్న తల్లితో సమానం. దీన్ని సమర్థిస్తూ మీ అభిప్రాయాలను చెప్పండి.
3. శిల్పి గురించి ఆత్మకథ రాయండి.

   ఉదా.. నేనెవరో తెలుసా! నేనొక శిల్పిని, నేను రాళ్ళను చెక్కి..........................................................................................................

## VI. కింది ప్రశ్నలలో ఏదేని ఒకదానికి సమాధానం రాయండి.

1. ఆకలిగా ఉన్న వాళ్ళకు అన్నం పెట్టడం, అవసరానికి సహాయం చేయడం మంచి లక్షణాలు, మీకు తెలిసిన ఇలాంటి మంచి లక్షణాలు గల వారి గురించి తెలపండి?
2. మీకు తెలిసిన ఇతర భాషల సూక్తులను రాయండి వాటి గురించి వివరించండి?
3. మీ గ్రామం / ప్రాంతంలో ఎవరైన ఒక కళాకారుని గురించి వివరించండి?

## VII. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

### (అ) పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.

1. కవితలల్లిన :........................................
2. ఎవరికెంత :........................................
3. గురూపదేశం :........................................
4. నరేంద్రుడు :........................................

### (ఆ) కింది విభక్తులను అర్థవంతంగా జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. డు, ము, వు, లు | ( ) | (అ) | చతుర్థీ విభక్తి |
| 2. కొరకు, కై | ( ) | (ఆ) | పంచమీ విభక్తి |
| 3. వలన, కంటె, పట్టి | ( ) | (ఇ) | సప్తమీ విభక్తి |
| 4. అందున్, నన్ | ( ) | (ఈ) | ప్రథమా విభక్తి |

### (ఇ) కింది వాటికి సమాధానాలు రాయండి.

1. తల్లిదండ్రులు - విగ్రహ వాక్యాలు రాయండి.
2. దశావతారాలు - విగ్రహ వాక్యాలు రాయండి.
3. నాలుగు వేదాలు - సమాసం పేరు రాయండి.
4. ఎండా వానలు - సమాసం పేరు రాయండి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్

## సంగ్రహణాత్మక మదింపు – II

## 8వ తరగతి - తెలుగు

విద్యార్థి పేరు : ...................... .................... సమయం : $2\frac{1}{2}$ గం॥

రోల్ నెంబర్ : ........................................

| విద్యాప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

**I. 'సురవరం ప్రతాపరెడ్డి' పాఠంలో మొదటి రెండు పేరాలు వినిపించి, కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి?**

1. సురవరం ప్రతాపరెడ్డి గారు ఎప్పుడు జన్మించారు?
2. సురవరం ప్రతాపరెడ్డి గారు ప్రారంభించిన పత్రిక ఏది? అది ఎప్పుడు ప్రారంభించబడింది?
3. గోల్కొండ పత్రిక ఏ యే వారాలలో వెలువడుతుండేది?
4. నేడు వెలువడుతున్న కొన్ని పత్రికల పేర్లు తెలుపండి?

**II. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**(అ). కింది పద్యాన్ని చదివి, భావాన్ని రాయండి.**

ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై
ఆరంభించి బరిత్యజింతురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్ననిహన్య మానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్

**(ఆ) కింది పేరాను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

వాలంటీన్ హవే ప్రపంచంలో మొట్టమొదటి అంధుల ప్రత్యేక పాఠశాలను 1784లో ప్యారిస్‌లో స్థాపించాడు. ఆయన తన పాఠశాలలోని విద్యార్థులు అక్షరాలను చేతితో తడిమి గుర్తు పట్టేటట్లుగా కాగితంపై ఉబ్బెత్తుగా వచ్చేటట్లు చేసేవాడు. దీనిని 'లైన్ టైప్' అని పిలిచేవాళ్ళు. ఈ విధంగా హవే ప్రపంచంలోని మొట్టమొదటి అంధుల పాఠశాల నిర్మాతగా పేరు గాంచాడు.

**ప్రశ్నలు:**

1. ప్రపంచంలో మొట్టమొదటి అంధుల పాఠశాల ఎప్పుడు ? ఎక్కడ స్థాపించారు?
2. లైన్ టైప్ అంటే ఏమిటి?
3. అంధుల విద్యాభ్యాసం ఏ లిపిలో కొనసాగుతుంది? దాని నిర్మాత ఎవరు?
4. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మీరు ఎలా సహాయపడతారు?

**(ఇ) కింది పేరాను చదివి, 4 ప్రశ్నలు తయారు చేయండి.**

పోతన 15వ శతాబ్ధికి చెందిన కవి. తెలుగులో భాగవతం రచించాడు. భోగినీ దండకం, వీరభద్రవిజయం అనే రచనలు కూడా ఇతనివే. వ్యాసుడు సంస్కృతంలో రచించిన భాగవత పురాణానికి పోతన భాగవతం ఆంధ్రీకరణం. దీనిలో 12 స్కంధాలున్నాయి. భాగవతంలోని దశమస్కంధంలో శ్రీకృష్ణుని బాల్య క్రీడలు ఎంతో మనోహరంగా వర్ణింపబడ్డాయి. ఇతని శైలి అతి మధురమైంది. పాఠకుల ఆదరణను చూరగొన్న కావ్యం భాగవతం.

**III. కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

**(అ) కింది లఘు ప్రశ్నలలో ఏవైనా మూడింటికి సమాధానాలు రాయండి.**

1. విద్య గొప్పతనం ఎలాంటిది?
2. పాండవుల గురించి కృష్ణునితో ద్రౌపది ఏమన్నది?
3. మనుష్యులు పూవులను ఎన్ని రకాలుగా ఉపయోగిస్తారు?
4. మూడుతరాలు పాఠంలో రచయితకు, ఆయన భార్యకు జరిగిన సంభాషణను క్లుప్తంగా రాయండి?
5. బ్రెయిలీ లిపికి గుర్తింపు ఎలా లభించింది?

**(ఆ) కింది వ్యాస రూప ప్రశ్నలలో ఏవైనా రెండింటికి సమాధానాలు రాయండి.**

6. చల్దులారగించుట పాఠ్య భాగ సారాంశాన్ని మీ సొంత మాటలలో రాయండి?
7. లేఖ పాఠ్యాంశం ఆధారంగా మీ గ్రామం / ప్రాంతంలో తాగునీటి సమస్య లేదా వీధి దీపాల సమస్యల గురించి సంబంధిత అధికారికి లేఖ రాయండి?
8. కాంక్ష కవిత ద్వారా కవి ఏమి ఉద్దేశిస్తున్నాడు?

## IV. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

**(అ) కింది పదాలకు అర్థాలు రాసి వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. పోటు : ..........................
2. సంగడీలు : ..........................
3. బెగడక : ..........................
4. మక్కువ : ..........................

**(ఆ) కింది వాక్యాలలో గీత గీచిన పదాలకు అదే అర్థం వచ్చే రెండు పదాలను రాయండి.**

1. ధాత్రిపై ఎన్నో జీవరాశులు నివసిస్తున్నాయి.
2. పంటలు పండాలంటే **జలం** ఉండాలి.
3. శ్రీరాముడు దశరథుని **పుత్రుడు.**
4. వీధి దీపాలు లేకపోతే వీధులలో **చీకటి** అలుముకుంటుంది.

**(ఇ) కింది పదాలను ఒకే వాక్యంలో ఉపయోగిస్తూ వాక్యాలు రాయండి.**

1. విద్య - కీర్తి
2. చెట్లు - వర్షాలు
3. యుద్ధం - నష్టం
4. దేశం - భాష

## V. కింది ప్రశ్నలలో ఏదైనా ఒకదానికి సమాధానం రాయండి.

1. ద్రౌపది నివేదన పాఠ్యాంశం ఆధారంగా శ్రీకృష్ణునికి ద్రౌపదికి మధ్య సంభాషణలు రాయండి?

   ఉదా.. శ్రీకృష్ణుడు:- అమ్మా! మీ తరుపున కౌరవ సభకు రాయబారిగా వెళ్ళుతున్నాను. నీవేమైనా చెప్పదలచుకున్నావా?

   ద్రౌపది:- ఓ కృష్ణా !......................................................................

2. 'కవల పిల్లలు' కథను విన్నారు కదా ! మీకు తెలిసిన ఇటువంటి మరోకథను సొంతమాటాల్లో రాయండి?

3. కింది పేరాను చదవండి. దానికి అనుగుణంగా చిత్రాన్ని గీయండి ఆ చిత్రాన్ని వర్ణిస్తూ సొంతమాటల్లో రాయండి?

అది ఒక పాఠశాల. పాఠశాల ఆవరణలో రకరకాల పూల మొక్కలు. పూలపై ఎగురుతున్న సీతాకోక చిలుకలు. పచ్చని పచ్చిక మధ్యలో ఎగురుతున్న జాతీయ పతాకం. పతాకం నుండి పడుతున్న పూలు.

## VI. కింది ప్రశ్నలలో ఏదేని ఒకదానికి సమాధానం రాయండి.

1. 'హాస్యం' పాఠంలో మీకు నచ్చిన హాస్య సన్నివేశం ఏది? అది ఎందుకు నచ్చిందో తెలపండి?
2. లూయీ బ్రెయిల్ 'బ్రెయిలీ లిపి'ని రూపొందించి ప్రపంచ కీర్తిని పొందాడు కదా! అటువంటి మంచి పనులు చేసిన వ్యక్తుల గురించి చెప్పండి?
3. చల్దులారగించుట పాఠంలో మీకు నచ్చిన పద్యమేది? అది ఎందుకు నచ్చిందో తెలపండి?

## VII. కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

(అ) కింది పదాలను విడదీయండి. సంధి పేరు రాయండి.

1. పడితిరింకేలా =
2. విద్యార్థి =
3. దశేంద్రియ =
4. ముచ్చటాడు =

### (ఆ) కింది పదాలకు విగ్రహవాక్యాలు రాసి, సమాసం పేరు రాయండి.

1. రమ్య స్థలము =
2. నాటక ప్రదర్శన =
3. వైతరణీ నది =
4. మూడు సమస్యలు =

**(ఇ) కింది వాటికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

1. **ధూర్జటి** శ్రీకాళహస్తీశ్వర శతకాన్ని రచించాడు. (ఏ భాషాభాగం)
2. శ్రీమతి చిట్టెమ్మ ఊరికి వెళ్ళింది.
   శ్రీమతి చిట్టెమ్మ తాతగారిని కలిసింది.
   (పై వాక్యాలు కలిపి ఒకే వాక్యంగా రాయండి.)
3. గోపబాలకులు, పద్మంలోని తామరదుద్దు చుట్టూరా ఉన్న రేకులలాగా కృష్ణుని చుట్టూ కూర్చున్నారు.
   (పై వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి.)
4. ఓట యొకింతయేనియు సుయోధను చిత్తము నందు లేదునీ.
   (పై పద్య పాదానికి గురు లఘువులు గుర్తించండి.)

# తెలుగు

## ప్రశ్న పత్రాలు తయారు చేసిన వారు

ప్రాథమిక స్థాయి:- (1వ తరగతి నుండి 5వ తరగతి వరకు)

1. జి. దుర్గారావు, ఎస్.ఆర్.జి,కృష్ణా
2. ఎమ్. శ్రీరంగాచారి, ఎస్.ఆర్.జి, వరంగల్
3. కె. దాలినాయుడు, ఎస్.ఆర్.జి, విజయనగరం

ప్రాథమికోన్నత స్థాయి:- (6, 7 , 8 తరగతులు)

1. టి. రామాంజనేయులు, ఎస్.ఆర్.జి, అనంతపురం,9490737552
2. ఇ. వెంకటశ్వర శర్మ,ఎస్.ఆర్.జి,మహబూబ్‌నగర్,

# సమ్మేటివ్ మదింపు పత్రం తయారీకి సూచనలు
# తెలుగు

---

- తెలుగు విషయంలో విద్యా ప్రమాణాల ఆధారంగా సమ్మేటివ్ పత్రాలు తయారు చేయడమైనది.
- ఇందులో మౌఖిక, రాత పరీక్షలకు సంబంధించిన పరీక్షాంశాలుంటాయి
- పరీక్షాంశాలు తరగతి స్థాయిని అనుసరించి రూపొందించడం జరిగింది.
- ఏ ఏ తరగతికి, ఏ ఏ ప్రమాణానికి ఎన్ని పరీక్షాంశాలుండాలో భారత్వ పట్టికలో సూచించడమైనది. వాటి ఆధారంగానే ప్రశ్నప్రతం రూపొందించుకోవాలి.
- సమేటివ్ మదింపు పత్రంలో విద్యాప్రమాణాలు రోమన్ అంకెల ద్వారా సూచించడమైనది. అవి.

**1, 2 తరగతుల విద్యాప్రమాణాలు**

⇒ I – వినడం, మట్లాడడం

⇒ II – ధారాళంగా చదవడం - అవగాహనతో చెప్పడం

⇒ III – రాయడం - ఉక్తలేఖనం

⇒ IV – సృజనాత్మక వ్యక్తీకరణ

**3 నుండి 8వ తరగతులకు విద్యా ప్రమాణాలు**

⇒ I – వినడం - మాట్లాడడం

⇒ II – చదవడం - రాయడం

⇒ III – స్వీయరచన

⇒ IV – పదజాలం

⇒ VI – సృజనాత్మకత

⇒ VII – ప్రశంస / ప్రాజెక్టు పని

⇒ VIII – భాషాంశాలు (భాషను గురించి తెలుసుకొందాం!)

- తెలుగులో స్థాయిని బట్టి ఎన్ని విద్యా ప్రమాణాలుంటే అన్ని విభాగాలుండాలి
- 1,2 తరగతులలో వినడం - మాట్లాడడం, ధారాళంగా చదవడం, సృజనాత్మక వ్యక్తీకరణ ప్రమాణాలను (I, II, IV విభాగాలను) మౌఖికంగానే నిర్వహించాలి. రాయడం - ఉక్తలేఖనం ప్రమాణాన్ని పూర్తిగా రాత పరీక్షగా నిర్వహించాలి. (III విభాగం)
- 3వ తరగతి నుండి 8వ తరగతి వరకు వినడం - మాట్లాడడం,ప్రశంస (I, VI విభాగలు) లోని అంశాలను మౌఖిక పరీక్ష ద్వారా నిర్వహించాలి.
- ఈ మౌఖిక పరీక్ష విధిగా నిర్వహించాలి. తరగతిలో విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని రాతపరీక్షకు ముందుగానీ, తరువాత గానీ నిర్వహించుకోవచ్చు. రాత పరీక్ష తరువాత నిర్వహించాలంటే దానికి తగిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తి చేయాలి.
- మిగిలిన విభాగాలు II, III, IV, VIII లలోని అంశాలను పరీక్షకు నిర్ధేశించిన సమయంలో (21/2 గంటలు) రాత పరీక్షగా నిర్వహించాలి.
- 1, 2, 3, 4, 5 తరగతులలో ప్రాజెక్టుకు సంబంధించిన ప్రశ్నలు పరీక్షలో ఇవ్వకూడదు
- 6, 7, 8 తరగతులలో ప్రాజెక్టుకు, ఉపవాచకానికి సంబంధించిన ప్రశ్నలు పరీక్షలో ఇవ్వకూడదు.
- ప్రతి విభాగంలో 3, 4, 5 ప్రశ్నలు ఇవ్వడం జరిగింది.
- ప్రశ్నాపత్రం తయారు చేయడానికి ముందుగా విద్యాప్రమాణాల ఆధారంగా పరీక్షాంశాలను తయారు చేసుకోవాలి.

## విద్యాప్రమాణాలు - ప్రశ్నించే విధానం.

### 1. వినడం - మట్లాడడానికి పరీక్షాంశాలు

గేయం, కథ, పద్యం, పాఠ్యాంశం, అపరిచిత అంశం, కవిత మొదలగు అంశాలలో ఏదైనా ఒకదానిని వినిపించి, దానికి సంబంధించిన 4 ప్రశ్నలు తయారు చేసుకొని అడగాలి.

**2. చదవడం - రాయడం పరీక్షాంశాలు:**

ఇందులో 3 అంశాలు ఇచ్చి ప్రతి అంశానికి 4 ప్రశ్నలు ఇవ్వాలి.

- పద్యం / గేయం / కవిత ఇచ్చి వాటి భావాన్ని రాయించడం.
- ఒక పేరా ఇచ్చి చదివించడం దానికి సంబంధించిన 4 ప్రశ్నలు ఇచ్చి సమాధానాలు రాయించడం
- ఏదైనా ఒక ఆంశాన్ని ఇవ్వడం 4 ప్రశ్నలు తయారు చేయించడం
- ఒక అంశాన్ని తప్పులతో ఇవ్వడం, వాటిని గుర్తింపజేసి, సరిచేసి రాయించడం
- పద్య / గేయ పంక్తులను తారుమారు చేసి ఇవ్వడం వాటిని సరిచేసి వరుస క్రమంలో రాయించడం.

పై విధంగా మరికొన్ని పరీక్షాంశాలు తయారు చేసుకొని ప్రశ్నాపత్రంలో ఇవ్వాలి.

**3. స్వీయ రచన - పరీక్షాంశాలు**

- ఇందులో లఘు, వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వాలి.
- లఘు ప్రశ్నలు 5 ఇచ్చి 3 ప్రశ్నలకు సమాధానం రాయించాలి
- వ్యాసరూప ప్రశ్నలు 3 ఇవ్వాలి. 2 ప్రశ్నలకు సమాధానం రాయించాలి.
- గ్రేడింగ్ మాత్రం మొత్తం 5 ప్రశ్నలకు ఇవ్వాలి.
- స్వీయరచనలో ఇచ్చే ప్రశ్నలు పాఠ్యాంశంతో పాటు, సొంతంగా ఆలోచించి రాయడానికి అవకాశం ఉన్న ప్రశ్నలు ఇవ్వాలి.

**4. పదజాలం - పరీక్షాంశాలు**

- ఇందులో 3 అంశాలు ఇవ్వాలి. ప్రతి అంశానికి 4 ప్రశ్నలు ఇవ్వాలి.
- అర్థాలు, వ్యతిరేక పదాలు, ప్రకృతి, వికృతులు, పర్యాయపదాలు, నానార్థాలు, జంటపదాలు, సొంత వాక్య పదాలు, వర్ణమాల అంశాలు పరీక్షాంశాలుగా ఇవ్వాలి.

**5. సృజనాత్మకత - పరీక్షాంశాలు :-**

దీనిలో ప్రాథమికోన్నత స్థాయిలో ఒక ప్రశ్న ప్రాథమికోన్నత స్థాయిలో 3 ప్రశ్నలు ఇవ్వాలి. ఒకదానికి సమాధానం రాయించాలి. ఈ మూడు ప్రశ్నలలో మౌఖిక, రాత, ప్రదర్శనకు అవకాశం ఉండే ప్రశ్నలు ఇవ్వాలి.

- చిత్రాలు గీయించి వర్ణించి రాయించడం
- గేయాలను అభినయిస్తూ పాడించడం
- సన్నివేశాంశాన్ని ఇచ్చి ప్రదర్శింపజేయడం
- ఒక ప్రక్రియను వివిధ రూపాల్లోకి మార్చి రాయించడం
- కవితలు / గేయాలు పొడిగించి రాయించడం
- సొంతంగా కథలు రాయించడం
- కరపత్రాలు తయారు చేయించడం మొదలైనవి.

**6. ప్రశంస - పరీక్షాంశాలు :-**

- ఇందులో 3 ప్రశ్నలు ఇవ్వాలి. ఒకదానికి సమాధానం రాయించాలి.
- భాషను ప్రశంసిస్తూ అభిప్రాయాలు చెప్పించే ప్రశ్నలు
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ సహకారాలు అందించడం పై స్పందించే ప్రశ్నలు.
- ఇతరులు చేసిన పనులను మెచ్చుకుంటూ అభినందింపచేయు ప్రశ్నలు
- మానవతా, నైతిక విలువలు పెంపొందింపజేయు ప్రశ్నలు ఇవ్వాలి.

**7. భాషాంశాలు- పరీక్షాంశాలు :-**

- ఇందులో 3 అంశాలు ఇవ్వాలి. ప్రతి అంశానికి 4 ప్రశ్నలు ఉండాలి.
- సంధులు, సమాసాలు, విగ్రహవాక్యాలు, విభక్తులు, భాషాభాగాలు, వాక్యాలు, కాలాలు, అలంకారాలు, ఛందస్సుకు సంబంధించిన ప్రశ్నలు ఉండాలి.

# తెలుగు
## జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

➢ జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 పాయింట్ స్కేలు ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+, A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలు (పాయింట్) ను కింది విధంగా మనం గుర్తించుకోవాలి.

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి నుండి - వరకు | గ్రేడు వివరములు | పాయింట్లు |
|---|---|---|---|
| C గ్రేడు | 0 నుండి 0.5 వరకు | తప్పనిసారిగా సహాయం అవసరం Need Help | 0 |
| B గ్రేడు | 0.5 నుండి 1.5 వరకు | పర్వాలేదు Fair | 1 |
| B+ గ్రేడు | 1.6 నుండి 2.5 వరకు | తృప్తికరం Good | 2 |
| A గ్రేడు | 2.6 నుండి 3.5 వరకు | ఉన్నతి ప్రగతి Excellent | 3 |
| A+ గ్రేడు | 3.6 నుండి 4.0 వరకు | అత్యున్నత ప్రగతి Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాధించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో$A^+$, A / $B^+$ /B / C గ్రేడును నిర్థారించాలి. ఉదాహరణలను ఇప్పుడు చూద్దాం.

# సామర్థ్యాలు వారీగా గ్రేడింగ్ విధానంపై అవగాహన

**I. వినడం - మాట్లాడడం :-**

ఈ సామర్థ్యాలో ఒక అంశం ఇచ్చి 4 ప్రశ్నలు ఇచ్చినప్పుడు 4 ప్రశ్నలకు సమాధానం చెప్పే $A^+$.3 ప్రశ్నలకు సమాధానం చెప్పే A. గాను, 2 ప్రశ్నలకు సమాధానం చెప్తే B. గాను అసలే చెప్పకుంటే C. గ్రేడులు ఇవ్వాలి.

**II. చదవడం - రాయడం :-**

ఇందులో మూడు అంశాలు ఇచ్చినప్పుడు గ్రేడింగ్ విధానం.

❖ పద్యం / గేయం / కవిత ఇచ్చి భావం రాయమన్నప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా సరిగా రాస్తే $A^+$ గాను, ఒకటి రెండు తప్పులతో రాస్తే A గాను, మిగితా సమయల్లో భావక్రమాన్ని బట్టి $B^+$,B గాను ఏమీ రాయకపోతే C గా గ్రేడులు ఇవ్వాలి.

❖ పేరా ఇచ్చి, ప్రశ్నలకు సమాధానాలు రాయమన్నప్పుడు 4 ప్రశ్నలకు సరిగా రాస్తే $A^+$ 3 ప్రశ్నలకు రాస్తే A గాను, రెండు ప్రశ్నలకు రాస్తే $B^+$ గా, ఒక ప్రశ్నకు రాస్తే B గాను, ఏమీ రాయకపోతే C గా గ్రేడులు ఇవ్వాలి.

❖ పేరాలో తప్పులు ఇచ్చి, గుర్తించి, సరిచేసి రాయమన్నప్పుడు పేరాలోనా 4 తప్పులు గుర్తించగల్గితే $A^+$ గాను, 3 తప్పులు గుర్తిస్తే A గాను, 2 తప్పులను గుర్తించి సరిగా రాయగల్గితే $B^+$ గాను, ఒక తప్పును గుర్తించి సరిగా రాస్తే B గాను ఏమీ రాయకపోతే C గాను గ్రేడులు ఇవ్వాలి.

❖ ఇలా ఏ అ ంశాన్ని ఇచ్చిన గ్రేడులు ఈ విధంగానే నిర్ణయించాలి.

❖ ఈ విద్యాప్రమాణం గ్రేడును ఎలా నిర్ణయించాలో చూద్దాం.

ఉదా.. ఒకటవ అంశం గ్రేడు $A^+$ - విలువ- 4 పాయింట్లు

రెండవ అంశం గ్రేడు B - విలువ - 1 పాయింట్లు

మూడవ అంశం గ్రేడు C - విలువ - 0 పాయింట్లు

3అంశాల మొత్తం పాయింట్లు = 5

మొత్తం అంశాలు = 3

అంటే $\frac{5}{3} = 1.6$ గ్రేడు = B

చదవడం - రాయడం విద్యాప్రమాణం గ్రేడు = B

## III. స్వీయ రచన:

ఇందులో లఘు, వ్యాసరూప ప్రశ్నలలో మొత్తం 5 ప్రశ్నలకు సమాధానం రాయాలి. ఈ ప్రశ్నలకు సమాధానం రాసిన విధానం బట్టి గ్రేడింగ్ ఇవ్వాలి. అంటే సరిగా రాస్తే $A^+$ గాను, మిగితా సందర్భాలలో సమాధానాన్ని బట్టి A, $B^+$, B గాను ఏ ప్రశ్నకు సమాధానం రాయకపోతే C గా గ్రేడులు ఇచ్చి వాటి ఆధారంగా ఆ విద్యాప్రమాణం గ్రేడు ఇవ్వాలి.

ఉదా..

1వ ప్రశ్న - గ్రేడు - $A^+$ విలువ = 4 పాయింట్లు
2వ ప్రశ్న - గ్రేడు - $B^+$ విలువ = 2 పాయింట్లు
3వ ప్రశ్న - గ్రేడు - C విలువ = 0 పాయింట్లు
4వ ప్రశ్న - గ్రేడు - B విలువ = 1 పాయింట్లు
5వ ప్రశ్న - గ్రేడు - A విలువ = 3 పాయింట్లు

మొత్తం పాయింట్లు = 10

మొత్తం ప్రశ్నలు = 5

గ్రేడు $\frac{10}{5} = 2$ పాయింట్లు గ్రేడు = B

**IV. పదజాలం - VII భాషాంశాలు : -**

ఇందులో ప్రతి విద్యా ప్రమాణంలో 3 అంశాలు ఉంటాయి. ప్రతి అంశంలో 4 ప్రశ్నలు ఉంటాయి. ఈ నాలుగు ప్రశ్నలకు సరియైన సమాధానం రాస్తే $A^+$ గాను, 3 ప్రశ్నలకు సరియైన రాస్తే A గాను, 2 ప్రశ్నలకే సరియైన సమాధానం రాస్తే $B^+$ గాను, 1 ప్రశ్నకు సమాధానం రాస్తే B గాను, నాలుగు తప్పుగా రాసిన, ఏమీ రాయకపోయినా C గ్రేడు గాను గ్రేడింగ్ ఇవ్వాలి.

ఉదా.. పదజాలం గ్రేడింగ్‌ను పరిశీలిద్దాం.

1వ అంశంలోని 4 ప్రశ్నల గ్రేడింగ్ = A. విలువ 3 పాయింట్లు

2వ అంశంలోని 4 ప్రశ్నల గ్రేడింగ్ = $B^+$. విలువ 2 పాయింట్లు

3వ అంశంలోని 4 ప్రశ్నల గ్రేడింగ్ = $A^+$. విలువ 4 పాయింట్లు

3 అంశాలలోని మొత్తం పాయింట్లు = 9

అంశాల మొత్తం = 3

గ్రేడు $\frac{9}{3} = 3$ పాయింట్లు గ్రేడు = A

ఈ విధంగానే భాషాంశాల విద్యాప్రమాణానికి గ్రేడు ఇవ్వాలి.

**V. సృజనాత్మకత : VI. ప్రశంస విద్యాప్రమాణాలు :**

ఇందు ప్రతి విద్యా ప్రమాణంలో 3 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి విద్యాప్రమాణంలోని 3 ప్రశ్నలలో ఒక ప్రశ్నకు సమాధానం రాయాలి. సమాధానం రాసిన దానిని బట్టి $A^+$, A, $B^+$, B, C గ్రేడులుగా ఇవ్వాలి.

## సబ్జెక్టు గ్రేడు నిర్ణయం :-

తెలుగు సబ్జెక్టులో 7 విద్యాప్రమాణాలు ఉన్నపుడు ఒక విద్యార్థికి వరుసగా B, $B^+$, A, $A^+$, C, C, B గ్రేడులు వచ్చినపుడు సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

| విద్యాప్రమాణాల సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | B | 1 |
| 2 | $B^+$ | 2 |
| 3 | A | 3 |
| 4 | $A^+$ | 4 |
| 5 | C | 0 |
| 6 | C | 0 |
| 7 | B | 1 |
| **మొత్తం పాయింట్లు** | | 11 |

$$\text{సబ్జెక్టు గ్రేడు} = \frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణాల సంఖ్య}} \quad \frac{11}{7} = 1.57 \quad = B + \text{గ్రేడు}$$

ఒక విద్యార్థికి తెలుగు సబ్జెక్టులో వచ్చిన గ్రేడు B + గ్రేడు.

**ఉదాహరణ 3:** విద్యార్థి గ్రేడు నిర్ణయం: ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ 4:** తరగతి గ్రేడు నిర్ణయం: ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థులు సంఖ్య చేత భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ 5:** పాఠశాల గ్రేడు నిర్ణయం: ఒక పాఠశాలలోని తరగతివారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.

# రాజీవ్ విద్యామిషన్ (ఎస్.ఎస్.ఎ) ఆంధ్రప్రదేశ్

## సమ్మేటివ్ మదింపు పత్రం తయారీ - భారత్వపు పట్టిక

### విషయం : తెలుగు

### 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు

| విద్యాప్రమాణం | | | I | | II | | III | | IV | | V | | VI | | VII | | VIII | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| తరగతి | మౌఖికం | రాత | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య | అంశం | ప్రశ్నల సంఖ్య |
| 1 | 80% | 20% | 1 | 4 | 3 | 12 | 3 | 12 | 1 | 1 | - | - | - | - | - | - | 8 | 29 |
| 2 | 70% | 30% | 1 | 4 | 3 | 12 | 3 | 12 | 1 | 1 | - | - | - | - | - | - | 8 | 29 |
| 3 | 40% | 60% | 1 | 4 | 3 | 12 | 2 | 5 | 3 | 12 | 1 | 1 | 1 | 1 | 3 | 3 | 14 | 38 |
| 4 | 40% | 60% | 1 | 4 | 12 | 9 | 2 | 5 | 3 | 12 | 1 | 1 | 1 | 1 | 3 | 3 | 14 | 38 |
| 5 | 30% | 70% | 1 | 4 | 12 | 9 | 2 | 5 | 3 | 12 | 1 | 1 | 1 | 1 | 3 | 3 | 14 | 38 |
| 6 | 20% | 80% | 1 | 4 | 3 | 9 | 2 | 8 | 3 | 12 | 1 | 3 | 1 | 3 | 3 | 4 | 14 | 43 |
| 7 | 20% | 80% | 1 | 4 | 3 | 9 | 2 | 8 | 3 | 12 | 1 | 3 | 1 | 3 | 3 | 12 | 14 | 51 |
| 8 | 20% | 80% | 1 | 4 | 3 | 9 | 2 | 8 | 3 | 12 | 1 | 3 | 1 | 3 | 3 | 12 | 14 | 51 |